క్లుప్తంగా

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఇచ్చోడ: తహసీల్దార్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 47 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే రాథోడ్ బాపూరావ్ మంగళవారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడలేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. తహసీల్దార్ తుకారాం, డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ రామారావు, బీఆర్ఎస్ మాజీ మండల కన్వీనర్ మెహరాజ్ అహ్మద్, ముఖరా(బి) సర్పంచ్ అడవ్ మారుతి, నాయకులు రాథోడ్ ప్రవీణ్, దాసరి భాస్కర్, వెంకటేశ్, రాథోడ్ ప్రకాశ్, గంగారెడ్డి, గోనే లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: స్థానిక రైతు వేదికలో లబ్ధిదారులకు ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖనాయక్ మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఎంపీపీ పోటే శోభాబాయి, జెడ్పీటీసీ ఆర్క పుష్పలత, పీఏసీఎస్ చైర్మన్ మారుతి డోంగ్రె, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, ఎంపీటీసీ సభ్యులు కోవ రాజేశ్వర్, స్వర్ణలత, సర్పంచులు జాదవ్ లక్కన్, విజయ ఉన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి



సమావేశంలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు

సిరికొండ: మండల అధికారులు ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉండి సేవలందించాలని ఎంపీపీ పెందూర్ అమృతరావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీవో సురేశ్ ఆధ్వర్యంలో మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో శాఖల అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. ప్రజాప్రతినిధులు తమ సమస్యలను వివరించారు. తహసీల్దార్ ప్రవీణ్, డిప్యూటీ తహసీల్దార్ జాదవ్ శంకర్, జెడ్పీటీసీ కుంరం చంద్రకళ, ఎంపీటీసీలు, సర్పంచులు, ఏవో జాదవ్ కైలాస్, విద్యుత్‌శాఖ ఏఈ రోహిదాస్, భగీరథ ఏఈ జైపాల్, హెల్త్ అసిస్టెంట్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సాధన, సెర్ప్ అధికారులు పాల్గొన్నారు.

పొరాదేవి ఆలయంలో పూజలు



నేరడిగొండ: మహారాష్ట్రలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పొరాదేవి ఆలయాన్ని బోథ్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్ మంగళవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జగదాంబదేవి, సేవలాల్ మహరాజ్‌లకు పూజలు చేశారు. ఆ తర్వాత సంత్ రామారావ్ మహారాజ్ సమాధిని దర్శించుకున్నారు. సంత్ శేఖర్ మహారాజ్ ఆశీర్వాదాలు తీసుకున్నారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి

ఉట్నూర్‌రూరల్: నిరుద్యోగ యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పూసం సచిన్ కోరారు. మంగళవారం ఐటీడీఏ పీవో చాహత్ బాజ్‌పాయ్‌కు వినతిపత్రం అందజేశారు. సచిన్ మాట్లాడుతూ ప్రభుత్వాలు వెంటనే ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు విడుదల చేయాలన్నారు.

గుండెపోటుతో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మృతి



భీమన్న (ఫైల్)

ఇచ్చోడ: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి డేగల భీమన్న (55) గుండెపోటుతో మృతిచెందారు. మంగళవారం ఆయనకు గుండెపోటు రావడంతో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. కాగా ఆయన స్వగ్రామం ఇచ్చోడలో బుధవారం అంత్యక్రియలు జరగనున్నాయి.

11 నుంచి నిరవధిక సమ్మె

తాంసి: అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని లేకపోతే ఈనెల 11 నుంచి నిరవధిక సమ్మె చేపట్టనున్నట్లు అంగన్‌వాడీ టీచర్ల మండల అధ్యక్షురాలు సరితారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్లతో కలిసి మంగళవారం స్థానిక తహసీల్దార్ లక్ష్మికి వినతిపత్రం అందజేశారు. అంగన్‌వాడీ టీచర్లు భాగీర్థ, విజయలక్ష్మి, వితబాయి తదితరులు ఉన్నారు.



బోథ్: శిశుమందిర్‌లో..



ఉపాధ్యాయుల వేషధారణలో పాఠశాల విద్యార్థులు



తలమడుగులో..

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ఉపాధ్యాయ దినోత్సవాన్ని జిల్లావ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు, పాలిటెక్నిక్‌లో సర్వేపల్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యార్థులే టీచర్లు మారి తోటివారికి పాఠాలు బోధించారు. ఉత్తమంగా బోధించిన వారికి బహుమతులు అందజేశారు. ఇంద్రవెల్లిలోని ఆశ్రమ బాలికల వసతి గృహంలో నిర్వహించిన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ హాజరై మాట్లాడారు. సమాజ శ్రేయస్సు ప్రదాత ఉపాధ్యాయుడు అని అన్నారు. కార్యక్రమాల్లో ఇంద్రవెల్లి ఎంపీపీ పోటే శోభాబాయి,జెడ్పిటీసీ ఆర్క పుష్పలత, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, లెక్చర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

\- సాక్షినెట్‌వర్క్



ఇంద్రవెల్లి: ఎన్‌లైన్ స్కూల్‌లో..



ఆదిలాబాద్‌లో..



ఆదిలాబాద్ పాలిటెక్నిక్ కళాశాలలో..



నేరడిగొండ: లెక్చరర్‌గా విద్యార్థిని..



బోథ్: మర్లపల్లి జెడ్పీఎస్ఎస్‌లో..



ఇంద్రవెల్లి: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేఖానాయక్



సిరికొండ మండల పరిషత్ పాఠశాలలో..



బోథ్: వివేకానంద పాఠశాలలో..



తలమడుగులో..

అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయం



సాత్నాలలో చేప పిల్లలు వదులుతున్న ఎమ్మెల్యే జోగు రామన్న

జైనథ్: రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. మంగళవారం ఆయన అధికారులు, నాయకులతో కలిసి సాత్నాల ప్రాజెక్ట్‌లో చేప, రొయ్య పిల్లలను విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సాత్నాల్లో ప్రస్తుతం 9.94 లక్షల చేప పిల్లలు, 4.90 లక్షల రొయ్య పిల్లల విడుదల చేశామన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లోని మత్స్యకారులు సంతోషంగా చేపలు పట్టుకుని ఉపాధి పొందవచ్చన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

జైనథ్: మండలంలోని నిరాల గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన పలువురు నాయకులు మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే జోగు రామన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏఎంసీ మాజీ చైర్మన్ యాసం నర్సింగ్‌రావ్, మాజీ వైస్ ఎంపీపీ కల్భాప్‌రెడ్డి, మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, నాయకులు అన్నెట్టి నాగన్న, పరాతే వసంత్ రావ్, నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. నాయకులు లోక భూమారెడ్డి, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, గ్రంథాలయ జిల్లా చైర్మన్ మనోహర్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, ఎంపీపీ గోవర్ధన్ పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న యశోద

ఎదులాపురం: విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా మిషన్ శక్తి కోఆర్డినేటర్ యశోద అన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని రణదీవెనగర్ జెడ్పీఎస్ఎస్ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. బేటీ బచావో–బేటీ పఢావోలో భాగంగా బాలలను రక్షిద్దాం–బాలలను చదివిద్దాం అనే నినాదంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా చట్టాలు, బాల్యవివాహం, ఫోక్సో చట్టాల, పరిశుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, జిల్లా సాధికారత కేంద్రం బృందం క్రిష్ణవేణి, కోటేశ్వర్, నిఖిలేశ్వర్, సఖీ సిబ్బంది నాగమణి, సుకేష్ణ పాల్గొన్నారు.

ఎండీఎం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆదిలాబాద్: మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కుంటాల రాములు పేర్కొన్నారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం అడిషనల్ కలెక్టర్ కె. శ్యామలాదేవికి ఆమె ఛాంబర్‌లో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికులకు సీఎం కేసీఆర్ రూ.3 వేలు పెంచుతామని హామీ ఇచ్చి జీవో విడుదల చేశారన్నారు. అయితే ఇప్పటివరకు డబ్బులు విడుదల కాకపోవడం అన్యాయమన్నారు. యూనియన్ నాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు ఉన్నారు.

నోటుపుస్తకాలు పంపిణీ

ఆదిలాబాద్‌రూరల్: ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆదిలాబాద్‌లోని ప్రభుత్వ గిరిజన కొలాం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఆదర్శ ఆటోమోటివ్ మారుతి కార్ షోరూం ఆధ్వర్యంలో 9, 10 చదువుతున్న గిరిజన విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. టీచర్లను సన్మానించారు. యాపల్‌గూడలోని జెడ్పీ సెకండరీ పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులు సత్కరించారు.

విధుల్లో సెకెండ్ ఏఎన్‌ఎంలు

ఇచ్చోడ: సమస్యల పరిష్కారం కోసం 20 రోజుల నుంచి సమ్మె చేసిన సెకెండ్ ఏఎన్ఎంలు మంగళవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సెకెండ్ ఏఎన్ఎం సంఘం నాయకులు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం గతనెల 15 నుంచి ఈనెల 3 వరకు సమ్మె చేసినట్లు తెలిపారు. కొన్ని కారణాలతో సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు పేర్కొన్నారు. అనంతరం స్థానిక వైద్యాధికారి కిరణ్‌కు వినతిపత్రం అందించారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి, అహల్య పాల్గొన్నారు.

సోయం పట్టుదలతోనే రైల్వేలైన్ మంజూరు

ఇచ్చోడ: ఎంపీ సోయం బాపూరావు పట్టుదలతోనే ఆదిలాబాద్, ఆర్మూర్ రైల్వేలైన్ మంజూరైందని సోయం బాపూరావు యువ సేన జిల్లా అధ్యక్షుడు అక్కెపెల్లి లక్ష్మణ్ తెలిపారు. ఇచ్చోడలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లా వాసులు చిరకాల కోరిక ఈ రైల్వేలైన్ సోయం కృషితోనే మంజూరైనట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా ఆదిలాబాద్ నుంచి ఆర్మూర్ మీదుగా హైదరాబాద్ వరకు రైల్వేలైన్ కోసం ఇక్కడి ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు.

కార్యవర్గం ఎన్నిక

ఆదిలాబాద్‌రూరల్: నాయీబ్రాహ్మణ సంఘం జిల్లా నూతన కార్యవర్గాన్ని పట్టణంలోని ఆర్ఎస్ గార్డెన్‌లో మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడిగా డ్యాగం వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శిగా రాచకొండ నవీన్ ఎన్నికయ్యారు. వీరిని సన్మానించి అభినందనలు తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చిక్కాల దత్తు, కలాల శ్రీనివాస్, రాంకుమార్ పాల్గొన్నారు.

దీక్షకు సంఘీభావం

బోథ్: బోథ్ డివిజన్‌గా చేయాలని చేపడుతున్న దీక్షలు మంగళవారానికి దీక్షలు 52వ రోజు చేరుకున్నాయి. దీక్షకు సంఘీభావంగా పట్నాపూర్ గ్రామానికి చైతన్య యూత్ సభ్యులు కూర్చున్నారు. ఎన్నికల్లోగా డివిజన్ చేయాలని లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని బోథ్ డివిజన్ సాధన సమితి సభ్యులు హెచ్చరించారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యం

ఇంద్రవెల్లి: గర్భిణులు, పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సుపర్‌వైజర్ అనిత అన్నారు. మండలంలోని గౌరపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన పోషణ్ మహా కార్యక్రమానికి హాజరయ్యారు. పిల్లల ఆరోగ్యం, గర్భిణులు తదితర వివరాలు తెలుసుకున్నారు. పుట్టిన బిడ్డకు వెంటనే ముర్రుపాలు తాగించాలన్నారు.

ఇచ్చోడ: పుట్టిన బిడ్డకు ముర్రుపాలు తాగించడంతో ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సీడీపీవో సౌందర్య అన్నారు. మండలంలోని దాబా(బి)లో మంగళవారం నిర్వహించిన పోషణ మాసంలో పాల్గొని మాట్లాడారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఉమారాణి, బాలింతల, గర్భిణుల పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని 'ఆశ'ల నిరసన



నిరసన తెలుపుతున్న ఆశవర్కర్లు

ఉట్నూర్‌రూరల్: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశవర్కర్లు దంతన్‌పల్లి, హస్నాపూర్ పీహెచ్‌సీల ఎదుట మంగళవారం నిరసన తెలిపారు. పెరుగుతున్న ధరలకనుగుణంగా రూ.18 వేల వేతనం చెల్లించాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం పోస్టుల్లో ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అనంతరం దంతన్‌పల్లి పీహెచ్‌సీ డాక్టర్ అనురాధకు వినతిపత్రం అందజేశారు. ఆశవర్కర్లు శోభ, యమున, అనిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: తమ న్యాయమైన డిమాండ్లు నెరవేర్చాలని ఆశవర్కర్ల యూనియన్, సీఐటీయూ నాయకులు డిమాండ చేశారు. వైద్యాధికారి శ్రీకాంత్‌కు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆశవర్కర్లు కాంత, సులోచన, నంద, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

గొర్రెల యూనిట్ల పంపిణీ వెంటనే చేపట్టాలి

తాంసి: ప్రభుత్వం వెంటనే గొర్రెల యూనిట్ల పంపిణీ చేయాలని వెనుకబడిన ప్రాంతాల, అణగారిన ప్రజల హక్కుల సాధన కమిటీ అధ్యక్షుడు గోడం గణేశ్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో యాదవ సంఘం నాయకులతో కలిసి మంగళవారం ఆయన మాట్లాడారు. రెండోవిడతలో భాగంగా జిల్లా వ్యాప్తంగా లబ్ధిదారులు డీడీలు తీసి గొర్రెల యూనిట్ల కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్, మండల యాదవ సంఘం అధ్యక్షుడు రాకేశ్ పాల్గొన్నారు.

తాత్కాలిక భవనం పరిశీలన

బోథ్: మండల కేంద్రంలోని ఫ్రెండ్స్ క్లబ్ స్థలంలో ఉన్న వెటర్నరీ ఆసుపత్రి పాత భవనాన్ని పంచాయతీరాజ్ శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. బోథ్‌లో పంచాయతీ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. సర్పంచ్ సురేందర్, వైస్ ఎంపీపీ లింబాజీ, ఎంపీటీసీ నారాయణ రెడ్డి, పీఏసీఎస్ సభ్యులు ఉమేష్, రాజు, వీడీసీ అధ్యక్షులు గంగాధర్, సత్యనారాయణ, రఫీ, రమేశ్ ఉన్నారు.

సీఐకి సన్మానం

బోథ్: మండల పరిషత్ కార్యాలయంలో సీఐ భీమేష్‌ను ఎంపీపీ తుల శ్రీనివాస్ మంగళవారం సన్మానించారు. సర్పంచుల సంఘం అధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి,మహిపాల్, ప్రశాంత్, రోహిదాస్, చంద్రమోహన్,భీముడు, లక్ష్మికాంత్, సక్కారాం, రమేశ్ ఉన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

బోథ్: మండలంలోని సొనాల వద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో సూర్యనగర్ గ్రామానికి చెందిన గుడిసె రాజేందర్ గాయపడి నిర్మల్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధికార ప్రతినిధి సాకటి దశరథ్ మంగళవారం ఆయన్ను పరామర్శించారు. తక్షణ సాయం రూ.5 వేలు అందించారు. బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానాల శేఖర్, రాకేశ్, రాజు, రాజన్న, రాజేశ్వర్, నర్సయ్య ఉన్నారు.

పరామర్శ

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామానికి చెందిన నల్ల లింగన్న సతీమణి నర్సమ్మ ఇటీవల మృతిచెందింది. కాగా, మంగళవారం బాధిత కుటుంబీకులను ఎంపీపీ తుల శ్రీనివాస్ పరామర్శించి రూ. 5 వేలు అందించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతున్న మునిగెల నారాయణను పరామర్శించారు. సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, అల్లకొండ ప్రశాంత్, మహిపాల్, భీముడు, రమేశ్, గంగమల్లు, మహిపాల్ ఉన్నారు.

సన్మానం

బోథ్: మండల కేంద్రానికి చెందిన అనుముల కృష్ణకాంత్ ఇటీవల ఫైర్ విభాగంలో ఎస్సైగా ఎంపికయ్యాడు. 2011–12లో పదో తరగతి చదివిన ఆయన మిత్రులు మంగళవారం ఆయన్ను సన్మానించారు. మాసం లక్ష్మి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు అనిల్ సత్కరించారు. మిత్రులు కట్కూరి సాయి, గొర్ల సాయి కిరణ్, సింధే సాయి, కుంట శ్రావణ్, అరుణ్, అముల్, వికాస్, సాయిరామ్, కార్తీక్, హరీశ్, నాగార్జున తదితరులు ఉన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ఇంద్రవెల్లి: సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ వైద్యుడు కార్తీక్ అన్నారు. మండలంలోని పిప్రి, లక్కుగూడ, చిలాటిగూడ, కేస్లాగూడ గ్రామాల్లో మంగళవారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, ఏఎన్ఎం సుగుణ, సముద్ర, లక్ష్మి, వందన ఉన్నారు.

డిగ్రీ కళాశాలలో లఘు నాటిక

ఎదులాపురం: పట్టణంలోని ప్రభుత్వ ఆర్ట్స్, కామర్స్ డిగ్రీ కళాశాలలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై లఘు నాటిక ప్రదర్శించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సాయం, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక నైపుణ్యాలు, మార్కెటింగ్. తయారీ, పోటీతత్వం వంటి అంశాలపై ఈ ప్రదర్శన నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జలగం అనిత, ఈడీసీ కోఆర్డినేటర్ చంద్రకాంత్, వైస్ ప్రిన్సిపాల్ పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం

తలమడుగు: జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకి ఎంపికైన తలమడుగు మండలం ఉన్నత పాఠశాలలో గణిత స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న డి.వెంకన్నను సన్మానించారు. హెచ్ఎం వినోద్ రెడ్డి, మురళీధర్, ఇన్‌చార్జి హెచ్ఎం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు లక్ష్మి, సుకుమార్ పేట్కులే, డి.సురేఖ, ఎం.వాసుదేవ్, ఎస్.సురేఖ, మమత, కిరణ్‌కుమార్ ఉన్నారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

ఉట్నూర్‌రూరల్: తనను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. మండలంలోని గోదరిగూడ గ్రామంలో మంగళవారం ఆయన పర్యటించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. వైస్ ఎంపీపీ బాలాజీ, బిఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్, అనుదీప్, సన్ని, రవికుమార్ పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులతో వెట్టిచాకిరీ

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుహాసినిరెడ్డి



సుహాసినిరెడ్డికి వినతిపత్రం ఇస్తున్న యూనియన్ నాయకులు

ఆదిలాబాద్: కాంట్రాక్టు ఉద్యోగులతో రాష్ట్ర ప్రభుత్వం వెట్టిచాకిరీ చేయిస్తోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి అన్నారు. తమ డిమాండ్లు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న నిరసన దీక్ష మంగళవారంతో రెండో రోజూ చేరింది. వారికి సంఘీభావాన్ని ప్రకటించి.. బీజేపీ అండగా ఉంటుందన్నారు. ప్రశాంత్, విజయ్, కిరణ్, రాజురెడ్డి, లింగాల చిన్నన్న, హారిక, సంతోష్, సతీశ్, సర్దార్, ప్రశాంత్, హరికృష్ణ, ఆనంద్ ఉన్నారు.

ఎదులాపురం: రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ శ్రీధర్, శ్రీకాంత్‌లకు జిల్లా ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఎన్‌హెచ్‌ఎం 543 మంది ఉద్యోగుల తరఫున ఈ వినతి పత్రం అందించారు.

అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయం

ఆదిలాబాద్: అన్ని వర్గాల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ధ్యేయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సుహాసినిరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని సరస్వతి శిశు మందిర్‌లో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఆధ్వర్యంలో కేంద్ర పథకాలపై ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను ఆమె తిలకించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో అవగాహన పెరిగి లబ్ధిదారులు సద్వినియోగం చేసుకునేలా దోహదం చేస్తోందన్నారు.

సీపీఎం నాయకుల ధర్నా



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ఆదిలాబాద్‌రూరల్: కేంద్రం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు నిరసిస్తూ ఆదిలాబాద్ రూరల్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. పార్టీ సీనియర్ నాయకుడు లంకా రాఘవులు, నాయకులు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధిక ధరలు పెంచడంతో పేద ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. పెంచిన ధరలను తగ్గించాలన్నారు. ప్రభుత్వాలు నోటిఫికేషన్లు జారీ చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాబోయే ఎన్నికల్లో ఆయా పార్టీలకు ఓటు ద్వారా తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

ప్యారాచూట్ అభ్యర్థులకు టికెట్ ఇవ్వొద్దు



సన్మానిస్తున్న సాజిద్‌ఖాన్

ఎదులాపురం: ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్యారాచూట్ అభ్యర్థులకు టికెట్ ఇవ్వొద్దని డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్లో స్క్రీనింగ్ కమిటీ చైర్మన్ మురళీధరన్, సభ్యుడు బాబా సిద్ధిఖీలను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అల్లూరి సంజీవరెడ్డి, టికెట్ కోసం రేస్‌లో ఉన్న తనకు కేటాయించాలని కోరారు. అనంతరం వారిని శాలువాతో సన్మానించారు.

రోడ్డు, కల్వర్టులకు మరమ్మతు చేపట్టాలి



వినతిపత్రం అందజేస్తున్న వీడీసీ సభ్యులు

నేరడిగొండ: ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా మండల కేంద్రంలో తెగిపోయిన సర్వీసు రోడ్డు తోపాటు కల్వర్టులకు మరమ్మతు చేపట్టాలని వీడీసీ సభ్యులు కోరారు. కేఎస్ఆర్ సంస్థ ప్రతినిధులతోపాటు ఎన్‌హెచ్ఏఐ పీడీలకు మంగళవారం వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. సర్పంచ్ పెంట వెంకటరమణ, వీడీసీ అధ్యక్షుడు ఏలేటి రవీందర్‌రెడ్డి, సభ్యులు తదితరులు ఉన్నారు.